నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 28 ఏప్రిల్ 2025 9 పేజీలు

## వ్యక్తులకు ఆధార్ కార్డు...

# భూములకు భూధార్ కార్డు...!!

- కొత్త రెవెన్యూ చట్టంలో భూధార్ కార్డుకు ప్రత్యేక స్థానం
- భూములకు శాశ్వత గుర్తింపు నెంబరు

**సూర్య కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

రెవెన్యూ చట్టంలో మొదటిసారిగా 'భూధార్ కార్డు' రాబోతుంది. వ్యక్తులకు ఆధార్ కార్డు మాదిరిగా.. రికార్డులో నమోదు చేసిన భూమికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యతో భూధార్ కార్డు జారీ చేయనున్నారు.దీన్ని వ్యవసాయ, వ్యవసాయేతర భూములకు ఇవ్వనున్నారు. దీంతో సంబంధిత భూమి సమగ్ర వివరాలు తెలుసుకోవచ్చు. ఇది ఎలక్ట్రా నిక్ రూపంలో ఉంటుంది. ప్రభుత్వం త్వరలో తీసుకురాబోతున్న కొత్త రెవెన్యూ చట్టం (ఆర్వోఆర్)లో భూధార్ కార్డుకు ప్రత్యేక స్థానం కల్పిస్తోంది. ఈ చట్టం అమల్లోకి రాగానే రెవెన్యూ శాఖ రికార్డుల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కమతాని(భూమి)కి భూధార్ నెంబరు కేటాయించనున్నారు. అయితే ఇది తాత్కాలికంగానే ఉంటుంది. భూములు రీసర్వే చేసిన తర్వాత శాశ్వత గుర్తింపు నెంబరు జారీ చేస్తారు. కొత్త ఆర్వోఆర్-2024 చట్టం అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని రెవెన్యూ, న్యాయ నిపుణులు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. భూ కమతానికి 14 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్య (యూనిక్ కోడ్)ను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేసే లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సైతం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది.ప్రతి రైతు తన భూముల వివరాల సమాచారం ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదవుతుంది. ఇది భూయజమాని, స్థానం, విస్తీర్ణం తదితర వివరాలను సులభంగా గుర్తించేందుకు ఉపయో గపడుతుంది. భూమి ఉపయోగాన్ని నిర్ధారిం చడం, ఆక్రమణలు, అక్రమ కట్టడాలను నివారిం చడానికి దోహపడుతుంది. విశిష్ట గుర్తింపు సంఖ్యలతో భూములను బ్యాంకింగ్, బీమా వ్యవస్థలతో సులభంగా **(మిగతా 2లో)**



## రజతోత్సవ సభకు భారీ ర్యాలీగా

# బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి రజతోత్సవ సభకు భారీ ర్యాలీగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బయలుదేరినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పండుగ వాతావరనంలాగా సభకు తరలి వెళ్తున్నామని, ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని, తెలంగాణ ఇంటి పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, కరీంనగర్ నియోజకవర్గం నుండి సుమారు 200 బస్సులలో ప్రజలు జాతరలాగా సభకు తరలి వస్తున్నారని అన్నారు. అంతకుముందు చింతకుంట లోని జిల్లా పార్టీ కార్యాలయంలో, జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్‌తో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.






## ప్రభుత్వ వైద్యంపై పేద ప్రజలకు భరోసా

- ధర్మాస్పత్రిలో మగ శిశువుకు జన్మనిచ్చిన కలెక్టర్ సతీమణి
- హాట్సాఫ్ కలెక్టర్ సాబ్

**సూర్య గోదావరిఖని** 2లో



# రాకేష్ మృతిపై వీడిన మిస్టరీ

**సూర్య బోయినపల్లి** 2లో

- నలుగురు స్నేహితులు బెదిరించడంతో
- చెట్టుకు ఉరి వేసుకుని మృతి
- నలుగురు వ్యక్తులు రిమాండ్‌కు తరలింపు

# ప్రభుత్వ వైద్యంపై పేద ప్రజలకు భరోసా

## -ధర్మాస్పత్రిలో మగ శిశువుకు జన్మనిచ్చిన కలెక్టర్ సతీమణి -హాట్సాఫ్ కలెక్టర్ సాబ్

**సూర్య-గోదావరిఖని:**

ఆయన ఒక జిల్లా కలెక్టర్. హంగు ఆర్భాటాలకు కొదవ లేకున్నా.. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు భరోసా కల్పించేందుకు తన సతీమణిని గోదావరిఖని ప్రభుత్వ ధర్మాసుపత్రి లో ప్రసవం చేపించి, నిజమైన ప్రజల అధికారి అని నిరూపించుకున్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా బాస్ గా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ సతీమణి విజయ డెలివరీ అయ్యారు. శస్త్ర చికిత్స చేసిన వైద్యులు కాన్పు చేసి పండంటి మగ శిశువు ను ప్రపంచానికి పరిచయం చేశారు. కాన్పు



అనంతరం తల్లి, కొడుక సురక్షితంగా ఉన్నారని ప్రభుత్వ ఆసుపత్రి స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ అరుణ తెలిపారు. కలెక్టర్ సతీమణి ఉన్నత చదువులు చదివినప్పటికీ భర్త అడుగుజాడల్లో నడుస్తూ మొదటి నుంచి గోదావరిఖని ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం వచ్చినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్ చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు మరింత నమ్మకం కలిగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గోదావరిఖని పట్టణంలో మెడికల్ కళాశాలతో పాటు ధర్మాసుపత్రి లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏకంగా జిల్లా కలెక్టర్ సతీమణి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందడం ఆదర్శనీయమని వైద్యులు కితాబునిచ్చారు. పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్య సేవలపై మరింత నమ్మకాన్ని కలిగించేలా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష తీసుకున్న నిర్ణయానికి నిజంగా హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే.

# నాగంపేటలో దొంగల బీభత్సం..

## - 10 ఇళ్లలో దొంగతనాలు.. తాళం వేసిన ఇల్లే టార్గెట్ గా చోరీ..

## - చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించిన సీఐ శ్రీనివాస్ గౌడ్

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో శనివారం అర్ధరాత్రి దొంగలు నానా బీభత్సం సృష్టించారు. వరుసగా 10 ఇళ్ల తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. 10 ఇళ్ల తాళాలు పగలగొట్టి దొంగలు లోనికి ప్రవేశించారు. ఏడు ఇళ్లను లూటీ చేయగా, మూడిళ్లలో ఏమీ దొరకలేదు. స్థానికుల వివరాల ప్రకారం, గ్రామంలోని గురుక లక్ష్మి ఇంట్లో లాప్ టాప్, మంగలి కొత్తూరి అంజయ్య ఇంటిలో 2 తులాల బంగారం, 30 తులాల వెండి దొంగలు దోచుకెళ్లారు. అదేవిధంగా చెప్పాల శేఖర్ చెప్పాల రాజయ్య చెప్పాల శంకర్ మంగళ జ్యోతి దేవవ్వ ఇళ్లలో దొంగతనానికి పాల్పడ్డారు. మరో మూడు ఇండ్లలో దొంగలు దొంగతనానికి యత్నించినప్పటికీ ఏమి దొరకలేదు. బాధితులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో చోరీ జరిగిన ఇళ్లను సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై ప్రేమానందం డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం తో పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఒకే రోజు వరుసగా పది ఇళ్లలో బీభత్సం సృష్టించడంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ ప్రేమనందం తెలిపారు.



# రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## - ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్

**సూర్య, హుజురాబాద్**



రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ అన్నారు. ఆదివారం రాత్రి హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామంలో జై బాపు, జై భీం, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి రాజ్యాంగం ప్రకారం నడుచుకునే పార్టీ అని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని అవమానిస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా పాదయాత్రలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించాలన్న పిలుపు మేరకు దేశవ్యాప్తంగా పాదయాత్రలు చేస్తూ ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నారని అన్నారు. ఈ యాత్రలోజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్ రాం రెడ్డి, కరీంనగర్ జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమ ఇంచార్జి రుద్ర సంతోష్, కరీంనగర్ డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని మహాత్మ గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ కోసం తామంతా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# హుజురాబాద్‌లో దారి పొడుగునా వాహనాలే

**సూర్య, హుజురాబాద్**



బిఆర్ఎస్ రజతోత్సవంను పురస్కరించుకొని ఎల్కతుర్తి లో జరిగే సభకు వెళ్లే వాహనాలతో రోడ్లన్నీ నిండిపోయాయి. సభ కోసం వచ్చే వాహనాలు మధ్యాహ్నం నుండి ప్రారంభం అయ్యాయి. దీంతో హుజురాబాద్ పట్టణం నుండి వెళుతుండడం తో రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి. పట్టణంలో రోడ్ల పై కిలో మీటర్ల పైగా వాహనాలు నిలిచి ఉన్నాయి. వాహనాలను క్రమ పద్ధతిలో సభకు పంపడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. చాలా దూరం నుంచి సభకు వచ్చే వారు రోడ్డు పక్కనే తమ వాహనాలను ఆపుకొని భోజనాలు, టిఫిన్లు చేశారు. సభకు కేసిఆర్ వచ్చే వరకు కూడా వాహనాలు ఇంకా పోతూనే ఉన్నాయి.

# తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం మధ్యహ్నం తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఎల్ల దేవా అనే మహిళ రెండు రోజుల క్రితం బంధువుల ఇంటికి వెళ్లారు. ఎల్ల దేవా ఇంట్లో ఎవ్వరు లేని విషయాన్ని గుర్తించిన దుండగులు ఇంట్లోకి ప్రవేశించి 6 మాసాల బంగారాం, 5 వేల నగదు దొంగలించారని తెలిపారు. ఎస్ఐ అశోక్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అశోక్ తెలిపారు. వేసవి సెలవులు రావడంతో మండలంలో ఏవరైన టూర్లు, బంధువుల ఇండ్లకు వెళ్లే వారు పోలీస్ స్టేషన్లో సమాచారం అందిస్తే ఆ ప్రాంతంపై నిగా పెట్టి పెట్రోలింగ్ నిర్వహిస్తామని ఎస్ఐ గ్రామస్తులకు సూచించారు.



# వ్యక్తులకు ఆధార్ కార్డు...భూములకు భూధార్ కార్డు ..!!!

(మొదటి పేజి తరువాయి)

అనుసంధానం చేయవచ్చు.భూ యజమాని హక్కుల గుర్తింపు, భూ వివాదాలను అరికట్టి పారదర్శకతను పెంచేందుకు ఆస్కారం ఉంటుంది. భూ వివరాలను సుల భంగా భద్రపర్చడం సులభమవుతుంది.కమతాలకు విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయిం చడంతో భూమికి గుర్తింపు ఇచ్చినట్లు అవు తుంది.

# రాకేష్ మృతిపై వీడిన మిస్టరీ

## - నలుగురు స్నేహితులు బెదిరించడంతో

## -చెట్టుకు ఉరి వేసుకుని మృతి

## - నలుగురు వ్యక్తులు రిమాండ్‌కు తరలింపు

**సూర్య బోయినపల్లి**



మర్లపేట గ్రామ శివారులో చంద్రగిరి రాకేష్ తండ్రీ మల్లేశం వయసు 24 సంవత్సరాలు కులం ఎస్సీ మాదిగ గ్రామం బోయిన్పల్లి అను అతడు అనుమానాస్పదంగా చనిపోయినాడని మృతుని తండ్రి సంద్రగిరి మల్లేశం ఫిర్యాదు పై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం .. మృతుని వద్ద దొరికిన మరణ వాంగ్మూలం లో రాసిన నలుగురు వ్యక్తులను పిలిచి విచారించగా సదరు నలుగురు వ్యక్తులు మృతుని యొక్క వ్యక్తిగత ఫోటోలు గూగుల్ షేర్ ద్వారా నలుగురు వ్యక్తులు పంపించుకుని అట్టి ఫోటోలు బయట పెడతామని నలుగురు వ్యక్తులు మృతుని బెదిరించి మృతుడు చనిపోయే విధంగా ప్రేరేపించినారని అట్టి ఫోటోలు బయటకి వస్తే తన పరువు పోతుందని సదరు నలుగురు వ్యక్తుల బెదిరింపులకు భయపడి మృతుడు మరల పేట గ్రామ శివారులోని చెరువులో చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడని మృతిని చావుకు బోయిన్పల్లి గ్రామానికి చెందిన తన స్నేహితులు నలుగురు యువకులు కారణమని విచారణలో తేలగా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

# ఆ "పూర్వ" విద్యార్థుల సమ్మేళనం..

## - 50 సంవత్సరాల తర్వాత

## కలుసుకున్న పూర్వ విద్యార్థులు, స్వర్ణోత్సవ వేడుకలు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాం చదువులమ్మ చెట్టు నీడలో, అని ఓ కవి అద్భుతమైన పాట రాశాడు, స్నేహానికి కులమతాలు, పేద, గొప్ప భేదాలు ఉండవని మరోసారి నిరూపించారు ఆ పూర్వ విద్యార్థులు, పదవ తరగతి చదివి 50 ఏళ్లు గడిచిన సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించి ఔరా అనిపించారు, కోరుట్ల పట్టణంలోని స్థానిక పోతని భూమయ్య గార్డెన్లో ఆదివారం 1974 -75 విద్యా సంవత్సరంలో కోరుట్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థి ,విద్యార్థులు 50 సంవత్సరాల తర్వాత అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్నారు, వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు ,ఆటవిడుపు కోసం పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ ఎంతో ఉల్లాసంగా గడిపారు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులైన గుర్రాల గోపాల్ బాలగంగాధర్ లను ఘనంగా సన్మానించారు. వారు నేర్పిన బాటలో వారు చెప్పిన విద్యతో ఉన్నతమైన స్థితికి చేరుకున్నామని అన్నారు, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో పాటు విద్యను అందించే గురువును కూడా గౌరవించి ముందుకు సాగితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఉపాధ్యాయులు అన్నారు, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ధనుంజయ్ చౌలా పరందాం, అశోక్ కుమార్, బురుగు రామస్వామి గౌడ్,కంటె బుచ్చిరాజం,తునికి సత్యనారాయణ, బింగి భూమనందంతోపాటు 68 మంది పూర్వ విద్యార్థులు పాల్గోన్నారు..

# పహల్గం దాడికి నిరసనగా ర్యాలీ

**సూర్య కరీంనగర్ టౌన్**




23డివిజన్ ఆర్ష మల్లేశం, చిగిరి రవీందర్,పైడి ప్రసాద్ ఆధ్వర్యంలో 50 మందితో సుభాష్ నగర్ సుభాష్ బొమ్మ దగ్గరి నుండి మంచిర్యాల చౌరస్తా వరకు జరిగిన కాశ్మీర్ లోని పహల్గం దాడికి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గీస శ్రీనివాస్,బండి శ్రీనివాస్,బొల్ల వెంకటేష్, నేరసాల వెంగ్గేయ్య,ఏంది హనీఫ్, పతర. శ్యంకుమార్, కొదటి రతన్కుమార్ ,రసభక్తుల వినయ్, గడమల్ల రాజ్కుమార్,ఆర్ష సాయి,కునామల్ల రాహుల్,

## వేసవి సెలవుల్లో పిల్లల భద్రతపై దృష్టి సారించాలి

### - ఉపాధ్యాయుడు తీగల రమేష్

**సూర్య,ఇల్లంతకుంట.**

పాఠశాలలకు వేసవి సెలవులు రావడంతో పిల్లలపై ప్రత్యేక భద్రత పై ద్రుష్టి సారించాలని ఇల్లంతకుంట వాణినికేతన్ హై స్కూల్ లో ఉపాధ్యాయుడు తీగల రమేష్ సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ పాఠశాలలకు వేసవి సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని,ఎండాకాలం స్కూల్ సెలవు దినంలో పిల్లలు తమ గ్రామీణ ప్రాంతాల్లోని చెరువుల్లో ఈతలు కొట్టడానికి వెళ్తారని, అందువలన ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై కొంత ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే పిల్లలు సెలవుల్లో ఉదయం నుంచి రాత్రి నిద్రించే వరకు ఫోన్లతోనే గడుపుతారు. దీంతో చురుకుదనం తగ్గిపోతుందని అన్నారు. పిల్లలకు బంధాలు అనుబంధాల విలువ తెలుసుకునేందుకు జీవితాలను మార్చే పుస్తకాలను చదివేందుకు జ్ఞాన సముపార్జనకు న్యూస్ పేపర్ రీడింగ్ అలవాటుగా మార్చుకునేందుకు సెలవుల్లో ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు. విద్యార్థుల గురించి చదువుతోని భవిష్యత్తు ఎంతో బాగుంటుంది అని ముఖ్యంగా 10వ తరగతి పూర్తయిన విద్యార్థులకు ఈ సెలవులు అత్యంత కీలకం లక్ష్యం వైపు తొలి అడుగు వేసేందుకు చాలా విషయాలు తెలుసుకోవాలన్నారు. లక్ష్యం దిశగా అడుగులు సజావుగా పడాలంటే ఎలాంటి నైపుణ్యాలను



నేర్చుకోవాలి అనే అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలి. కాబట్టి పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడద్దని ఉపాధ్యాయుడు తీగల రమేష్ విద్యార్థుల గురించి ఒక రచనగా ఎన్నుకొని "ఓ విద్యార్థి వీరుడా రేపటి భావి పౌరుడా"నీ భవిష్యత్తు ప్రశ్నగా మారేన ఓ వీరుడా". చదవంటే శ్రద్ధ లేదు ఆటల మీద మక్కువ లేదు నీ ధ్యాసంతా ఫోను మీద రా ఓ వీరుడా. నీ మనసంతా ఫోన్ మీద రా. మేలుకో యువతరమా తెలుసుకో నీ విలువను బంగారు భవిష్యత్తు బాటలోన సాగిపో" అని వివరించారు.

## చందుర్తి లో ఘనంగా టిఆర్ఎస్ రజతోత్సవ ఉత్సవాలు

**- వరంగల్ కెసిఆర్ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లిన జనం - తెలంగాణలో కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారు**

**- రజతోత్సవాలలో పలువురు వక్తలు**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తా ఆవరణలో గల టిఆర్ఎస్ గద్దె వద్ద మండల టిఆర్ఎస్ శ్రేణులు పార్టీ జెండా ఆవిష్కరణ చేసి టిఆర్ఎస్ రజతోత్సవాలను ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.



అనంతరం టిఆర్ఎస్ రజతోత్సవాలలో భాగంగా వరంగల్లో నిర్వహించే టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ బహిరంగ సభకు మండలం నుండి అధిక సంఖ్యలో జనం, పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీని వాస్, మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య, లు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిందని తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి ఆదరాభి మానాలు ఉన్నాయని యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు మళ్లీ కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని వరంగల్ సభకు బయలుదేరి వెళ్లారు.

## బి ఆర్ ఏస్ రజతోత్సవ సభ కి భారీగా తరలిన ప్రజానీకం, నాయకులు

**సూర్య, ఇల్లంతకుంట.**

బి ఆర్ ఏస్ పార్టీ గులాబీ జెండాలను మండలకేంద్రం, అన్నీ గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి, గ్రామ శాఖల అధ్యక్షులు ఆవిష్కరణలు



చేశారు. ఇల్లంతకుంట, జంగారెడ్డిపల్లే, పోత్తూరు, పలు గ్రామాల్లో వున్న తెలంగాణ తల్లీ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా బి ఆర్ ఏస్ రజతోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ కు మండలం లోని అన్నీ గ్రామాల్లో ని ప్రజానీకం, నాయకులు భారీగా తరలి వెళ్లారు. జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లు గారి రవీందర్ రెడ్డి,ఏఎంసి మాజీ చైర్మన్ చింతలపల్లి వేణు రావు, మాజీ వైస్ ఎంపిపి సుధగోని శ్రీనాథ్ గౌడ్, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసి లు,నాయకులు, తదితరులు వున్నారు.

## బోరు పంపు సెట్ ప్రారంభించిన నాయకులు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం లాల్ సింగ్ తండా గ్రామంలో వడ్డెర కాలనీలో కలెక్టర్ నిధులతో బోరు బావి వేశారు ఆదివారం మోటర్ పంప్ సెట్ బిగించి మోటర్ ను వీర్నపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్



లాకవత్ రాముల నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పని నరసింగం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పని శివరామకృష్ణ ,లాల్ సింగ్ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య విట్టల్, భూక్య రామ్ రెడ్డి ,గుగులోత్ లింగమూర్తి ,భూక్య రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మే డే కరపత్రం ఆవిష్కరణ

**సూర్య,ఇల్లంతకుంట**

మండలంలోని వల్లంపట్ల,పొత్తూరు గ్రామాల్లో చేయూత భవన నిర్మాణ కార్మిక సంఘం,కార్మికుల ఆధ్వర్యం లో 139 వ మే డే కరపత్రాన్ని



ఆవిష్కరణ చేశారు. 139 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేయాల్సి వస్తోందని, కేంద్రంలో అధికారంలో బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి 4 కోడ్ లుగా బీభజించి,బ్రిటీషర్లతో కొట్లాడి సాధించుకున్న చట్టాలు మార్చడం బీజేపీ కి తగదని,బీజేపీ కార్మికుల కోసం ఎలాంటి చట్టాలు చేయక పోగా ఉన్నచట్టాలను మార్చడం తగదన్నారు. భవన నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలు నిండిన వారికి భవన నిర్మాణ సంక్షేమ బోర్డ్ ద్వారా రూ. 5 వేల పెన్షన్, ప్రమాదలకు రూ. 10 లక్షలు,సహజమరణం రూ. 5 లక్షలు,వివాహలకు రూ. 1 లక్ష,,డెలివరి కి రూ. 50 వేలు ఇవ్వాలని,లేబర్ డిపార్ట్మెంట్ వారు ప్రతినెలా అన్నిరకాల కార్మికులతో సమావేశం చేయాలని, లేబర్ కార్డులు లాప్స్ కాకుండా రెన్యువల్ చేయాలని,పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని, నూతన లేబర్ కార్డులు ఇవ్వాలన్నారు. ఐక్యతను చాటడానికి మే డే ఉపయోగ పడుతుందన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమానికి అదిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు,భవన నిర్మాణ కార్మిక సంఘం వల్లంపట్ల అధ్యక్షులు దప్పు స్వామి,జక్కనిపెల్లి బాబు, రవి,సందేవేనిఎల్లయ్య,జక్కనిపెల్లి కొమురయ్య,మల్లమారి కనకరాజు,ఎర్రవెల్లిబాబు,మంద శ్రీను,ఎర్రవెల్లిరాజు తదితర సుతారి కార్మికులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య కోనరావుపేట**

అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా మూల వాగు నుండి ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. వేములవాడ పట్టణం తిప్పాపూర్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు రెండు ట్రాక్టర్లలో మూలవాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పోలవరం పేట మండలం మంగళపల్లి వద్ద పట్టుకొని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎవరైనా మూల వాగు నుండి అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## కొడిమ్యాలలో ముగిసిన U17 బాయ్స్ క్రికెట్ టోర్నమెంట్

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో U-17 బాయ్స్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ zphs స్కూల్ గ్రౌండ్ లో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో కొడిమ్యాల జియో టీం మొదటి స్థానం, నాచుపల్లి టీం రెండవ స్థానం నిలిచాయి. ఈ టోర్నమెంట్ కి మొదటి క్యాష్ ప్రైజ్ 3000/- ముత్యం శంకర్ NSUI ప్రెసిడెంట్ కరీంనగర్, రెండవ క్యాష్ ప్రైజ్ 2000/- , కప్ లు కొడిమ్యాల క్రికెట్ క్లబ్ వారు స్పాన్సర్ గా అందజేశారు క్రీడాకారులను ఉద్దేశించి గౌరవ అధ్యక్షులు మాట్లాడుతు ఆటలు ఆనందంతో పాటు ఆరోగ్యాన్ని ఇస్తాయి. ఆటలో గెలుపు ఓటములు జీవితంలో గెలుపు ఓటములను స్వీకరించేలా చేస్తాయి. విజేతలుగా నిలిచిన వాళ్ళు ఆ స్థానాన్ని కాపాడుకునేలా నిరంతర సాధన చేయలని ఓడిన వాళ్ళు మళ్ళీ గెలిచే వరకు పోరాడలని ఆయన ప్రసంగం ముగించారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు : కొడిమ్యాల క్రికెట్ క్లబ్ గౌరవ అధ్యక్షులు:ఎర్రోజు మోహనచారి,అధ్యక్షులు :రాపర్తి లక్ష్మణ్,ఉపాధ్యక్షులు: సురేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి :డేవిడ్ సన్,కోశాధికారి :చొక్కాల నాగార్జున,క్రీడాకారులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు

## ఘనంగా బీరన్న లగ్గపట్నం ఉత్సవాలు

**-అంగరంగ వైభవంగా కొనసాగుతున్న కార్యక్రమాలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం లోని జూలపల్లి గ్రామంలో గొల్ల కురు మల ఆరాధ్య దైవమైన వీరన్న ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లగ్గ పట్నం కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు రోజులుగా కొనసాగుతున్న ఉత్సవాల్లో గొల్ల కురుమలు, భారీ



ఎత్తున హాజరై తమ ఆరాధ్య దైవమైన బీరన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. కాగా గత ఐదు రోజులుగా బీరన్న ఉత్సవాలు అంగరంగ వైభవంగా గొల్ల కురుమల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఈనెల 23 నుండి ప్రారంభమైన ఉత్సవ కార్యక్రమాలు రోజురోజుకు సరికొత్త కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు మొదటి రోజు పాలు నెయ్యే కార్యక్రమం అనంతరం దేవాలయాల్లో పాలాభిషేకం జలాభిషేకం అలాగే పోచమ్మ కొలుపు శివలింగాలు తీయుట కార్యక్రమాలు నిర్వహిం చారు. బోనాల ఉత్సవాలు భాగంగా గావు పిల్లను పట్టారు. నిత్యం బీరన్న గుడి వద్ద బీర్ల పూజలచే బీరన్న కథ ప్రజలను ఎంతో ఆకర్షిస్తున్నాయి. వీరు వివిధ వేషధారణలో కథ రూపంలో ప్రజలకు వివరించడం జరుగుతుంది. మే ఒకటో తేదీ వరకు ఈ ఉత్సవాలు పూర్తవుతాయని నిర్వాహకులు తెలిపారు. కాగా గొల్ల కురుమల జూలపల్లి చెందిన గొల్ల కురుమల బంధువులు వివిధ గ్రామాల్లో ఉన్న కుటుంబ సభ్యులు తమ సొంత గ్రామమైన జూలపల్లికి వచ్చి బీరన్న కొలుపు ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. జూలపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.





# మల్లారెడ్డి సేవలు చిరస్మరణీయం

## - మాజీ ఎమ్మెల్సీ టీజీవన్ రెడ్డి

**సూర్య సారంగంపూర్**

దివంగత కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ కొండ్ర మల్లారెడ్డి సేవలు చిరస్మరణీయమని కరీంనగర్ పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి అన్నారు. మల్లారెడ్డి 15 వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో నీ ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సారంగాపూర్ మండలానికి మల్లారెడ్డి పేరు నామకరణం చేస్తామని గతంలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు గుర్తు చేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి మాట్లాడుతూ మల్లారెడ్డి నాకన్న ముందుగానే ఎమ్మెల్యే పోటీ చేసినట్లు గుర్తు చేశారు.నియోజక వర్గాలు వేరు



అయినప్పటికీ నాతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవన్నారు.మల్లారెడ్డి స్థానిక సంస్థల తో పాటు సహకార రంగాల పై అవగహన ఉండేదన్నారు.మల్లారెడ్డి బహుముఖ ప్రజ్ఞ శాలి కల వ్యక్తి అన్నారు.మారుమూల చిన్న గ్రామాన్ని ఈ రోజున ఆయన చొరవతో మండల కేంద్రం ఏర్పడటం తోపాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సారంగాపూర్ మండలానికి ప్రముఖ స్థానం ఉన్నట్లు వివరించారు. సారంగాపూర్ మండలానికి మల్లారెడ్డి పేరు ను జోడించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తనవంతు కృషి చేస్తానన్నారు. అలాగే బీర్పూర్ సారంగాపూర్ మండలానికి డిగ్రీ కళాశాల ఏర్పాటు ఆవశ్యకత గురించి పలువురు విన్నవించగా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి డిగ్రీ కళాశాల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోండ్ర రామచంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి భూక్య సరళ ,బీర్పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెర్పూరు సుభాష్ యాదవ్, బీర్పూర్ మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, సింగిల్ విండో అధ్యక్షులు నవీన్ రావు, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆసాడి హరీష్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేకుట శేఖర్ యాదవ్, నాయకులు బేతి పూర్ణచందర్ రెడ్డి బేర మహేష్, గుర్రాల రాజేందర్ రెడ్డి ,మహంకాళి రాజన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం నిర్వహణ అభినందనీయం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

దేశానికి డా. బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవటం కోసం ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని పద్మనాయక వెల్మ సంఘం జిల్లా అధ్యక్షులు అయిల్నేనీ సాగర్ రావు అన్నారు. వారు జీవితంలో చేసిన త్యాగాలు, రచనలపై సంక్షిప్త సందేశం ఇవ్వటం, వారి వారసత్వ గౌరవ వందనంగా ఒక్క నిమిషం మౌనం పాటించటం కార్యాచరణతో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు,



కార్యక్రమ నిర్వాహకులు, నల్ల శ్యామ్ నిర్వహణలో ఆదివారం జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అని కూడా పిలువబడే డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్, ప్రఖ్యాత భారతీయ న్యాయవేత్త, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త, రాజకీయవేత్తగా కొనసాగారన్నారు. భారతదేశ రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీకి అధ్యక్షత వహించడం, దేశానికి మొట్టమొదటి న్యాయ మంత్రిగా పనిచేసినందుకు ఆయన బాగా ప్రసిద్ధి చెందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిక్కీ కో ఆర్డినేటర్ నల్ల శ్యామ్ తో పాటు సీనియర్ అంబేద్కరిస్ట్ నక్క విజయ్,మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, కోరుగంటి రాము, కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, రవి, గంగాధర్, మాజీ విద్యాధికారి మద్దెల నారాయణ, బొల్లె రాజన్న, అంజన్న, లక్కం ప్రసాద్, దుమాల గంగాధర్ అంబేద్కర్ రిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో జిల్లా కవులకు సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ జనజాగృతి కళా సమితి ఆధ్వర్యంలో కవి సాయంత్రం సోషల్ మీడియా గ్రూపు ఏడవ కవి సమ్మేళనం కార్యక్రమం హైదరా బాద్ రవీంద్ర భారతి కళా క్షేత్రంలో ఆదివారం జరిగింది. రెండు రాష్ట్రాల నుండి పలువురు కవులు, రచయితలు పాల్గొన్న కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కవయిత్రి మార విజయలక్ష్మి, ఐకేపీ ఎపియం కవి వోదెల గంగాధర్ కి శాలువ, జ్ఞాపికలతో సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు పొన్నం రవి చంద్ర, కవి సాయంత్రం గ్రూపు అధ్యక్షులు ముక్కెర సంపత్ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది.అంతకు ముందు ప్రజా కవి అందెశ్రీ హాజరై కవిత్వంపై, రచనలపై, ఉద్యమాలపై కవులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ల నుండి పలువురు సాహితి వేత్తలు పాల్గొనడం జరిగింది. సన్మానం పొందిన కవులను జిల్లాకి చెందిన కెవి నరేందర్, బూర్ల చంద్రశేఖర్,గుండేటి రాజు, కట్టి వేణు, చింతల గంగాధర్, శ్రీలక్ష్మి, లావణ్య, లక్ష్మి, మాడిశెట్టి శ్రీనివాస్, అనిత, బండి విజయ్, కోల శ్రీనివాస చక్రవర్తి ఇంకా పలువురు అభినందించడం జరిగింది.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## - మధుర క్షణాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు

**సూర్య ధర్మపురి:**



జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలోని పట్టణంలోని చైతన్య భారతి విద్యానికేతన్ హై స్కూల్ లో 2005-2006 లో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి 2005- 2006 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు, వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తోటి మిత్రులు, ఉపాధ్యాయులతో గడపడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ సంగన బట్ల రామకిష్టయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఎంత ఉన్నత స్థానాల్లో ఉన్నా ఈ కార్యక్రమానికి హాజరై ఉపాధ్యాయులు, తోటి మిత్రులు, పాఠశాల తో వారికి ఉన్న మధుర క్షణాలను గుర్తు చేసుకోవడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు.వీరు వివిధ ఉద్యోగాల్లో, సాఫ్ట్ వేర్ రంగాలలో, బ్యాంక్ ఉద్యోగులుగా, పోలీసు శాఖల్లోను స్థిరపడ్డారని ఆనందం వ్యక్తం చేశారు. తమకు మంచి క్రమశిక్షణతో చదువు నేర్పిన ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వొజ్జల శ్రీకాంత్, చాడ వంశీ, జొన్నల నవీన్, బొజ్జ సతీష్, ఫణిభూషన్, నీరజ, యమున, నాగరాణి, లక్ష్మీ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు,

# సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాల యంలో ఆదివారం స్వామి వారి ప్రత్యేక పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు మాట్లాడ తు ఆదివారం రోజు అమావాస్య తిథి ఉన్నట్లయితే ఆ తిథి ని అమా భాను యోగం అని పిలుస్తారు అన్నారు. జాతక చక్రం లోని రవి గ్రహ దోష నివారణ పూజలు చేసుకోవడానికి ఈ రోజు అత్యంత అనుకూలం అని వివరించారు. ఈ రోజున ఎవరయితే సూర్యునికి 3 దోసిట్లా నీరు చూపించి అర్ఘ్యం ఇస్తారో వారికి సూర్య భగవానుడు సంపూర్ణ ఆరోగ్యం తేజస్సు, యశస్సు, విద్య, బుద్ధి ప్రకాశత్వం ప్రసాదించును అన్నారు. అమా భాను యోగం ఆదివారం నాడు అమావాస్య తిథి ఉన్నట్లయితే చాలా దివ్యమైన రోజు. ఈరోజు సూర్యునికి సంబంధించిన పర్వదినం. ఈ రోజు చేసే స్నానం, దానం, జపం, హెూమం లక్ష రెట్ల ఫలితం ఇస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ రోజున గోధుమ రవ్వ పంచదార కలిపిన ప్రసాదం నివేదన చేసిన ద్వాదశ అధిత్యులుని పూజించిన పలితం కలుగును అన్నా రు. నవగ్రహాలకు అధిపతి సూర్యభగవానుడు. ఆయన అనుగ్రహం ఉంటే ఎవరికైనా అసాధ్యమైనది అంటూ ఏదీ ఉండదు. సుర్యారాధనతో విద్యా, వ్యాపారాభివృద్ధి జరుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. అవివా హితులకు వివాహమవుతుంది. సంతానం కలుగుతుంది. మనఃశ్శాంతి లభి స్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ &ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రేటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర శ్రీధర్, కోట రమేష్, నాగేశ్వర్, సత్యనారయణ. మల్లారెడ్డి, వెంకటేశ్వర రావు, శ్రీనివాస్.

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

## - మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

**సూర్య మెట్‌పల్లి**



రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. ఆదివారం పట్టణంలో సన్న బియ్యం లబ్ధిదారు అతియా బేగం కుటుంబ సభ్యులతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా, రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అందే మారుతి బాపూజీ సహ పంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం పేద ప్రజల కడుపు నింపుతుందన్నారు. రాష్ట్రంలో దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికి పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించే ందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం పక్కగా అమలు పర్చేందుకు రేషన్ షాపుల ద్వారా లబ్దిదారులకు లోటు పాట్లు ఉంటే సరి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరే రాజకుమార్, మొహమ్మద్ రహీముద్దీన్, మహమ్మద్ అనాస్, మహమ్మద్ మదర్ తదితరులు పాల్గొన్నారు

# బసవేశ్వర్ జయంతికి రావాలని

# మంత్రి దామోదర రాజానర్సింహకు ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఈనెల 30 న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే బసవేశ్వర జయంతి కార్యక్రమానికి రావాల్సిందిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహాకు ఉత్సవా కమిటీ ఆహ్వానం పలికారు. ఆదివారం హైదరాబాద్ లో బసవేశ్వరా ఉత్సవా కమిటీ చైర్మన్, ఎంపీ సురేష్ శెట్కార్, జగిత్యాలకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు గుంటి జగదీశ్వర్ లు ఆహ్వాన పత్రిక అందజేశారు. రవీంద్రభారతి లో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం 28 ఏప్రిల్ 2025 5


# కెసిఆర్ స్ఫూర్తితో నియోజకవర్గంలో నింపేందుకు పార్టీ శ్రేణులు పనిచేయాలి

**- 16నెలలు గడిచినా 16పైసలు పని చేయని - ప్రజలకు ప్రయోజనం చేకూర్చని మంత్రి**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

సూర్య మంథని

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి కోసం కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ఫూర్తితో మంథని నియోజకవర్గంలో వెలుగులు నింపేందుకు పార్టీ శ్రేణులు పనిచేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలివెళ్తున్న సందర్భంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ కళాశాల ఎదురుగా బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన ఆయన వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన పార్టీ టీఆర్ఎస్ పార్టీ అని, ఏ లక్ష్యం కోసమైతే ఆవిర్భవించిందో ఆ లక్ష్యాన్ని ముద్దాడి పదేండ్ల సుపరిపాలన అందించిందన్నారు. నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24ఏండ్లు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు



నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీశ్రేణులు, కుటుంబ సభ్యులు, సైనికులు తరలివెళ్తున్నట్లు చెప్పారు. బహిరంగ సభలో కేసీఆర్ మాటలు వినేందుకు ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని, ఆయన మాటలతోనే నియోజకవర్గంలో మార్పు రావాలన్నారు. ఆనాడు మహనీయుల స్ఫూర్తితోనే ఉద్యమం కొనసాగిందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందన్నారు. అయితే నియోజకవర్గంలో మాత్రం ఆ మహనీయుడు అందించిన రాజ్యాంగం అమలు కావడం లేదన్నారు. ఒకే కుటుంబానికి 40ఏండ్లు అవకాశం ఇస్తే ఆ కుటుంబం బాగుపడుతుందే తప్ప ప్రజలకు ఎలాంటి మేలు జరుగుతలేదని, కనీస వసతులు లేని నియోజకవర్గంగా మారిందన్నారు. ఏ ఉద్యమ స్ఫూర్తితో దేశానికి స్వాతంత్ర్యం, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా ఇక్కడ మాత్రం స్వాతంత్ర్యం రాలేదన్నారు. పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించామని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16నెలలు గడుస్తున్న 16పైసల పని చేయలేదన్నారు. అంతే కాకుండా నియోజకవర్గ ప్రజలకు మంత్రి పదవి ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చడం లేదని, అలంకారణ ప్రాయమేనని ఆయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం గురించి, ఉద్యమాల గురించి అర్థం అయితే నే నియోజకవర్గంలో పరిపాలన గురించి అర్థం అవుతుందని అన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ చేసే దిశా నిర్దేశం నియోజక వర్గానికి ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. బహిరంగ సభకు వెళ్తున్నారని అనేక అడ్డంకులు ఇబ్బందులకు గురిచేశారని, పోస్టర్ లు తొలగించడం, వాల్ రైటింగ్‌లు తీసేసినా ప్రజలు, అభిమానులు స్వచ్ఛందంగా సభకు తరలివెళ్తున్నారని ఆయన స్పష్టం చేశారు.

# దుద్దిల్ల కుటుంబంపై విమర్శలు చేస్తే ఖబర్దార్ పుట్ట మధు

సూర్య మంథని

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలను మంథని యూత్ కాంగ్రెస్ నాయకులు సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్ లు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవి సోమనపల్లి మానేరు పై ఉన్న బ్రిడ్జి మరమ్మతుల పరిశీలనకు వెళ్లిన పుట్ట మధు గతంలో కాంగ్రెస్ పార్టీ పీవీ నరసింహారావు గారు నిర్మించి ప్రజలకు అంకితం చేసిన బ్రిడ్జ్ పాతగా మారి రాకపోకలకు ఇబ్బంది అవుతుందని మంత్రి శ్రీధర్ బాబు పట్టించుకోవడంలేదని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నీ కమిషన్ల కోసం కాంట్రాక్టర్లను బెదిరించి నాణ్యత లోపంతో నిర్మించిన ఓడేడు బ్రిడ్జి గాలివానకు కూలిపోయిన సంగతి మంథని నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని, 10 సంవత్సరాలు




అధికారంలో ఉన్నావు కదా, సోమనపల్లి బ్రిడ్జికి మరమ్మత్తులు చేయాలని, కొత్త బ్రిడ్జికి నిధులు తేవాలని నీకు సోయి ఎందుకు రాలేదు పుట్టమధు అన్నారు. ఇక్కడున్నటువంటి ఇసుకను లారీలలో అధిక లోడుతో బ్రిడ్జి పై తరలించడం వల్ల అడవి సోమనపల్లి బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని అన్నారు. గత పది సంవత్సరాలు నీ కుటుంబం, మీ సతీమణి, నీ అల్లుళ్ళు మంథని నియోజకవర్గంలో రౌడీయిజం,గుండాయిజానికి, వసూళ్లకు పాల్పడుతూ అనేక మంది పైన దాడులు, అక్రమ కేసులు పెట్టించిన మీ కుటుంబ సభ్యుల్ని ఏమని సంబోధించాలో నీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ప్రజా పాలన వచ్చి 16 నెలల్లో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వేలకోట్ల నిధులు తీసుకొచ్చి మంథని నియోజక వర్గంలో స్కూళ్లు, హాస్పటల్లు , రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనలో అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. స్వర్గీయ శ్రీపాద రావు ఆశయ సాధన కోసం, శ్రీధర్ బాబు అడుగుజాడల్లో నడుస్తున్న దుద్దిల్ల శ్రీనుబాబు లాంటి గొప్ప నాయకుల పైన విమర్శలు చేస్తే ఖబర్దార్ పుట్ట మధు నువ్వు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే నిన్ను మూడుసార్లు ప్రజలు ఓడగొట్టిన మీ తీరు మారకపోవడం సిగ్గుచేటని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైసెట్టి రాజు,సూరయ్యపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రు విజయ్ ఉన్నారు.

# ఎలిగేడులో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు

సూర్య ఎలిగేడు



మండలంలోని గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పార్టీ రజతోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల ప్రధాన కూడలిలో పార్టీ జెండాలను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వరంగల్ లో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల ద్వారా భారీగా తరలి వెళ్లారు. టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఉపన్యాసం వినాలని ఉత్సాహంతో ఎలిగేడు మండలం నుంచి స్వచ్ఛందంగా వందలాది మంది తరలి వచ్చారని నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి-మోహన్ రావు, నాయకులు న్యాతరి పోచాలు, బాపయ్య,వినోద్, రాజేష్, తిరుపతిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ కార్యకర్తలు ఉన్నారు.

# కమాన్ పూర్ లో వేర్వేరుగా విద్యార్థుల సమ్మేళనం

సూర్య సెంటినరీ కాలనీ



కమాన్ పూర్ మండల కేంద్రం లోని మూర్తి విద్యాలయం పాఠశాలలో 2004-2005 బ్యాచికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మూర్తి విద్యాలయ ప్రస్తుత ఆపిల్ కిడ్స్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్ - మంలో భాగంగా 2004-2005 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత కలుసుకుని ఆత్మీయ పలకరింపు చేసుకున్నారు ఈ సందర్భంగా ఒకరికి ఒకరు కష్ట సుఖాలు పంచుకుని తమ గురువులను సత్కరించుకుని వేడుక, నిర్వహణ సరస్వతి మాతకు పూల మాలలు జ్యోతి ప్రజ్వలనలో కున్నారు. తమ తి గత 20 సంవత్సరాల జ్ఞాపకాలను నెమరు వేసుకుని న విద్యార్థిని విద్యార్థులు క్లాస్ రూమలలో కూర్చొని తమ అధ్యాపకులచే పాఠాలు చెప్పించుకుని చిన్ననాటి అనుభూతిని పొందారు. ఈ కార్యక్రమంలో అలనాటి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా రేపు పెద్దపల్లి బంద్

**- ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకుల ప్రకటన**

సూర్య - పెద్దపల్లి ప్రతినిధి



ఈనెల 22న కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా పహెల్గామ్ లో యాత్రికులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడి చేసి 28 మందిని చంపిన ఘటనను పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కమల్ కిషోర్ శారద, సయ్యద్ మస్రత్, కోశాధికారి కొమురవెల్లి జయప్రకాష్ ఖండించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ ఈనెల 29 న మంగళవారం పెద్దపల్లి బందుకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని కోరారు. లారీ అసోసియేషన్, ఆటో యూనియన్, కూరగాయల మార్కెట్, ఆటోలు, వ్యాన్ అసోసియేషన్, ఇతర ఇండస్ట్రీ సంస్థలు బందుకు మద్దతు ప్రకటించారని తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు బంద్ పాటించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాదూరి వినోద్ కుమార్, దేవరకొండ రాజు, వనపర్తి శ్రీనివాస్, కొత్తపల్లి సత్యనారాయణ, తాహెర్ ఖాన్, లక్ష్మీనారాయణ, అఖిల్, ఖరీం, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల జిల్లా ఉపాధ్యక్షులుగా మహమ్మద్ రజాక్

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ రజాక్ ను తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మట్ట రాజన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కె కళాధర్ రెడ్డి లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ రజాక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం,ఆత్మ గౌరవం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా నాయకులకు, జేఏసీ నాయకులకు, బండెల సంపత్, పాల శంకర్, బర్ల తిరుపతి, సింగవేన సదయ్య తోపాటు పలువురు కళాకారులకు, తెలంగాణ ఉద్యమకారులకు తనను నియమించిన జిల్లా అధ్యక్షులు మట్ట రాజన్న, ప్రధాన కార్యదర్శి కె కళాధర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. నాకు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తూ తెలంగాణ ఉద్యమకారులను, కళాకారులను ఏకతాటిపైకి తెచ్చి వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని రజాక్ తెలిపారు. మహమ్మద్ రజాక్ నియామకం పట్ల పలువురు కళాకారులు, తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు.

# బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్లిన నాయకులు

సూర్య కాల్వ శ్రీరాంపూర్




కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ నాయకులు మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బి.ఆర్.ఎస్ జెండాలను ఆవిష్కరించి,వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించిన 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కనీ విని ఎరుగని రీతిలో చలో వరంగల్ రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజానీకం కెసిఆర్ పరిపాలన కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కెసిఆర్ సభకు తరలి వెళ్లిన వారిలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, మాజీ మార్కెట్ చైర్మన్ కొట్టె సుజాత రవీందర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు కదురు మానస సతీష్, అడిగొప్పుల రాణి మోహన్, తీగల నాగరాజు, పుప్పాల నాగార్జున రావు, కొల్లూరి రాజమల్లు, నిదానపురం దేవయ్య, మాదాసి సువర్ణ చందు, గోనే శ్యామ్, బి కౌసల్య శంకర్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం, మండల యూత్ అధ్యక్షులు నూనేటి కుమార్, నాయకులు సారంగపాణి, బర్ల తిరుపతి, కూకట్ల నవీన్ యాదవ్, తిరుపతి, శ్రీనివాస్, రమేష్, కుమార్, రాజు తదితరులు ఉన్నారు.

# ఐఎన్‌టియుసి సోషల్ మీడియా ఇంచార్జిగా మేకల మారుతి యాదవ్ నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరికాలనిలోని ఐన్టియుసి కార్యాలయంలో రాష్ట్ర మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు మరియు ఐన్టియుసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు చైర్మన్ .జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐన్టియుసి ఆర్జీ త్రీ, ఏపిఏ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్జీ-3 ఏరియా ఓసిపీ-2 లో పనిచేస్తున్న మేకల మారుతి యాదవ్ ను ఐన్టియుసి ఆర్జీ త్రీ, ఏపిఏ ఏరియా సోషల్ మీడియా ఇంచార్జిగా నియమిస్తూ అట్టి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ యూనియన్ క్రమశిక్షణ లోబడి యూనియన్ సిద్ధాంతాలను,




కార్యాచరణనను, కార్మికుల కోసం సాధించిన ఫలితాలను ఎప్పటికప్పుడు కార్మిక లోకానికి చెరవేస్తూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని తెలపడం జరిగింది. అనంతరం మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను ఐన్టియుసి కుటుంబ సభ్యుల సహకారంతో, క్రమశిక్షణతో నిర్వహిస్తానని తెలుపుతూ, ఇట్టి నియమకానికి కృషి చేసిన రాష్ట్ర మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు కి,ఐన్టియుసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ కి,వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి కి ,కేంద్ర ఐన్టియుసి నాయకులకు మరియు ఆర్జీ త్రీ, ఏపిఏ నాయకులు,సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, జీఎం కమిటీ సభ్యులు ఎల్లంకి రామారావు,రెసిడెంటల్ కమిటీ సభ్యులు బత్తుల రమేష్,సత్రం సమ్మయ్య మరియు నాయకులు శ్రీనివాస్,సదానందం,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కాటం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

**సూర్య రుద్రంగి**



వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు రుద్రంగి మండలంలోని అన్ని గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం భారీ సంఖ్యలో తరలివెళ్లారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనిబస్ స్టాండ్ ఆవరణలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి, బీఆర్ఎస్ నాయకులు జెండా ఆవిష్కరించి బస్సులలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధిలో దేశానికి నెంబర్ వన్ గా నిలిచింద న్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలనే తరలివెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలయూత్ అధ్యక్షుడు కొడగంటి శ్యామ్, నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, కంటె రెడ్డి, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, నాగులపల్లి రవి, కాదాసు లక్ష్మణ్, గొళ్లెం నర్సింగ్, తలారి నర్సయ్య, గెంటె ప్రశాంత్, దయ్యాల నారాయణ, మోహన్, గంగాధర్, గంగారెడ్డి, నరేష్, మణిదీప్, బాబా, కొండయ్యలతో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర కోకో టీం కోచ్ గా టేకుమల్ల వెంకటేష్ నియామకం

**సూర్య గంభీరావుపేట**



తెలంగాణ రాష్ట్ర కోకో టీం కోచ్ గా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన తీకుమల్ల వెంకటేష్ నియామక మయ్యారు. సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తూ ఎస్ జీఎఫ్ అండర్ 19 సిద్దిపేట జిల్లా స్పోర్ట్స్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న వెంకటేష్ ఏప్రిల్ 30 నుండి మే 5 వరకు ఢిల్లీలోని చత్రపతి స్టేడియంలో జరిగే జాతీయ స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 కోకో పోటీలకు తెలంగాణ నుండి పాల్గొనే బాలుర కోకో టీంకు కోచ్ గా ఎంపిక కావడం జరిగింది. వెంకటేష్ నియామకం పట్ల మాల మహానాడు సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసెల చంద్రం మిత్రులు శ్రేయోభిలాషులు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## లక్ష్మీపూర్ లో కొవ్వొత్తులతో ర్యాలీ


**సూర్య రామడుగు.**



రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి మాజీ సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు గౌడిసెల తిరుపతి గౌడ్ ఆధ్వర్యం లో భూడిగజంగళ కాలనీ నాయకుల సమక్షంలో కాశ్మీర్లోని వహల్గంలో మృతి చెందిన హిందువుల ఆత్మ శాంతికి నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి శాంతి యాత్రలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కర్ర సహాయంతో విద్యుత్ తీగలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గోనే నాయక్ తండ పంట పొలంలో కట్టే సహాయంతో విద్యుత్ వేలాడుతున్న పట్టించుకోని సెస్ అధికారులు ప్రమాదపాంచుల్లో విద్యుత్ తీగలు ప్రమాదా లు జరగకముందే చర్యలు తీసుకోవా లి.గతంలోనే గతంలోనే సెస్ అధికారులకు లూజ్ విద్యుత్ తీగలు కరా సహాయంతో ఉన్నవని తెలియజేశాం కానీ సెస్ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా లూజ్ విద్యుత్ తీగలను ప్రమాదాలు జరగక ముందే మరమ్మత్తు చేయాలని కోరారు.భూక్య తిరుపతి నాయక్

## పహల్గాం దాడికి నిరసన అమరులకు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ


**సూర్య - మానకొండూర్ :**



జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారికి నివాళిగా ఆదివారం మండ లంలోని అన్నారం గ్రామంలో గ్రామస్తులు అందరూ కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొవ్వొత్తులతో పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హనుమాన్ దేవాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అమరులకు నివాళులర్పించారు. మౌనం పాటించారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎ. ఆంజనేయులు అన్నారు.దాడిలో అమరులైనవారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. వెంటనే ఉగ్రవాదులను శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మూగల మహేందర్ రెడ్డి, పప్పు సమ్మయ్య, కుమ్మరి సంపత్, ఉష కోయిల రమేష్, అట్ల గట్టయ్య, ఆరెల్లి గోపాల్, కత్తర్ల మల్లికార్జున్, పాకాల రాఘవరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను శిక్షించాలి.. పహల్గాం పర్యాటకులపై దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**సూర్య - కరీంనగర్**




జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు చేసిన దాడిని నిరసిస్తూ కరీంనగర్ ఆల్ ఫోర్ వీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు కానీగంటి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన వారికి సంఘీభావంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు.ఈ సందర్భంగా కానీగంటి రమేష్ మాట్లాడుతూ జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు చేసిన దాడిని ప్రతీ ఒక్కరు ఖండించాల న్నారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇలాంటి సంఘటనలు మరొకసారి జరగకుండా ఉగ్రవాదాన్ని అణచివేయాలన్నారు.కరీంనగర్ కార్ మెకానిక్ యూనియన్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మునీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బాబా, బాడీ మెంబర్స్,మెకానిక్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆరెస్ రజతోత్సవ వేల అజయ్ రక్త దానం

**సూర్య, చొప్పదండి**



భారత రాష్ట్ర సమితి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా చొప్పదండి నియోజకవర్గ యువజన విభాగం ఇంచార్జ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ ఆదివారం రక్త దానం చేశాడు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి అంటే తెలంగాణ ప్రజలకు ఇంట్లో పార్టీ లాగా భావిస్తారని కచ్చితంగా భవిష్యత్తులో కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం ఆవిర్భవించిన పార్టీ బిఆరెస్ అన్నారు.

## ప్రజల మౌలిక సదుపాయాలకే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం

**-బిఆర్ఎస్ సీనియర్ నేతలు పోలాస నరేందర్, నరాల శేఖర్**

**సూర్య, వేములవాడ**




తెరాస ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 వ వార్డులో మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ నేత పొలాస నరేందర్ జెండా ఆవిష్కరణ చేశారు.జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం పొలాస నరేందర్ మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన తెలంగాణ అభివృద్ధి కొరకే తెలంగాణ రాష్ట్ర సమితినీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏర్పాటు చేయడం జరిగిందని,ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు నీళ్ళు,నిధులు,నియమాకాల్లోనే కాకుండా,తెలంగాణ ప్రజలకు మాలిక సదుపాయాల కల్పించడంలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్న ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసి,ఎన్నో ఉద్యమాలను చేపట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్ దేనని నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం,రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుటకై ,రాష్ట్ర ప్రజల ఆధాభిమానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే కాకుండా ,అట్టడుగు బడుగు బలహీనవర్గాల వారికి ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన మహానుభావుడు కేసీఆర్ అని నరేందర్ అన్నారు. ఈ కార్యక్ర మంలో వార్డ్ మాజీ కౌన్సిలర్ బి అర్ ఎస్ నేత నరాల శేఖర్,బి అర్ ఎస్ నాయకులు దమ్మ భాస్కర్,నేరెళ్ల మహేష్,చల్ల దిలీప్,రెగుల మధు, అవుటు బాబు, అమూల్య సంజీవ్,తోట రాకేష్,మామైండ్ల రాము,మెరుగు ప్రేమ్,మమిండ్ల సన్నీ ,నరాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ తిలకించిన బీజేపీ శ్రేణులు

**సూర్య,వేములవాడ**



ప్రధానమంత్రి మోడీ మన్ కీ బాత్ 121 ఎపిసోడ్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసులో ఎల్ఈడి ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల లో ఏ ప్రధానికి చేయని ఆలోచన దేశ ప్రధాని అయి ఉండి తన మనసులో ఉన్న ఆలోచన ప్రజలతో పంచుకునే గొప్ప కార్యక్రమం మన్ కి బాత్ అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి ప్రతి బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో తిలకించడం జరిగిందన్నారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు కోట్ల మంది వీక్షిస్తున్న మన ప్రధాన మోడీ మన్ కి బాత్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ మార్త సత్తయ్య, బిజెపి సీనియర్ నాయకులు సంటి అంజిబాబు, గుడిసె మనోజ్, అన్నం నరసయ్య, మెరుగు లక్ష్మణ్, గుంటి కనకయ్య, జవ్వాది శేఖర్, పార్టీ పట్టణ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## హిందువుల పై దాడికి నిరసనగా నేడు బంద్ కు పిలుపు

**- బంద్ కు అందరూ సహకరించాలి**

**- హిందువుల ఐక్యవేదిక**

**సూర్య రామడుగు**

కాశ్మీర్లోని వాహల్గంలో హిందువులపై పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడికి నిరసనగా రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామం లో సోమ వారం హిందూ ఐక్యవేదిక శాఖ బంద్ కు పిలుపునిచ్చింది... ఈ సందర్భంగా సోమవారం గ్రామంలోని వ్యాపార వాణిజ్య సముదాయాల యజమానులు సహకరించాలని కోరారు..

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-హాజరైన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆదివారం2004-05 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఆరు నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు ఒక చోట కలుసుకొని ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదివిన బడి, నాడు గురువులను నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జిన్న అనిల్,తీగల అనిల్,ఎర్రవెల్లి నరేష్,కచ్చకాయల మహేష్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మే డే వాల్ పోస్టర్‌ను విడుదల చేసిన ఆరెల్లి పోషం

**సూర్య-గోదావరిఖని:**




ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ముద్రించిన మే డే వాల్ పోస్టర్ ను ఆదివారం పట్టణంలోని భాస్కర్ రావు భవన్‌లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ-1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 మే 1 న జరిగే 139 వ మేడే వేడుకలను సింగరేణి ఆర్జీ-1 ఏరియా లోని అన్ని బొగ్గు గనులు, డిపార్ట్మెంట్స్ లలో కార్మిక వర్గం ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సింగరేణి లో కొత్త గనుల కోసం, సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.40 వేల కోట్ల బకాయిలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలనే తదితర డిమాండ్లపై మేడే స్ఫూర్తితో ఏఐటియుసి పోరాటాలు నిర్వహిస్తుందని, ఆ పోరాటాలలో కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా మే 20 న జరిగే సమ్మె లో సింగరేణి కార్మికులు పాల్గొనాలని పోషం కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు సిద్దమల్ల రాజు, ఎం. చక్రపాణి, చెప్యాల భాస్కర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, నాయిని శంకర్, అజిమొద్దిన్, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, బి సమ్మయ్య, ఇజ్జగిరి రాజు, నారగోని వెంకటేశ్వర్లు, ఎజ్జ రాజయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ చంద తిరుపతి, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**సూర్య, వీణవంక**




వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ప్రతి ఆదివారం రైతు వేదిక వద్ద జరుగుతున్న వారసంతలో సంతకు వచ్చే ప్రజల సౌకర్యార్థం వేసవికాలం దృష్టిలో ఉంచుకొని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో విజయ వాటర్ ప్లాంట్ చల్లూరు వారి సౌజన్యంతో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ లు మాట్లాడుతూ.... వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉన్నందున ఆదివారం అంగడికి వచ్చే ప్రజలసౌకర్యార్థం వారి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ప్రారంభించామని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ విజయ వాటర్ ప్లాంట్ చల్లూరు వారికి, సహకరిస్తున్న దాతలందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎలువాక నరేష్, గోమాత ఫ్లెక్సీ ప్రింటర్ సాయి, విజయ వాటర్ ప్లాంట్ నల్లగొని మొగిలి గౌడ్, సదానందం గౌడ్, గాజుల హరిత, కడమంచి దివ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రుద్ర పారాయణం

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి వారి సంకల్పం మేరకు ఆదివారం స్థానిక వేద పండితులు బ్రాహ్మణోత్తములచే రుద్ర పారాయణము, లక్ష్మీ సూక్త పారాయణము అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ స్వామివారి కళావేదిక పైన అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక వేద పండితులు దేవస్థాన ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, దేవస్థానం సూపరిండెంట్ కిరణ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు .

## భారతీయ గ్రామీణ డాక్ కర్మచారి సంఘ్ కమిటీ జిల్లా కన్వీనర్ గా భోగా సత్తన్న

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల వైశ్య భవన్ లో ఆదివారం జరిగిన భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్ ) అనుబంధ భారతీయ గ్రామీణ డాక్ కర్మచారి సంఘ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా భోగా సత్తన్న,కమిటీ సభ్యులుగా జి తిరుపతి, కడారి అజయ్, మెరుగు శంకరయ్య, రామడుగు సుధాకర్, అణుగు రాజేశ్వర్ రెడ్డి, నాందేల్లి ప్రకాష్ రావు, డి చంద్రశేఖర్,రాకేశ్ ను నియమించారు. భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ డివిజన్ అధ్యక్షులుగా దాడి మల్లేశం, సూపర్వైజర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సకినాల అనిల్ కుమార్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగుల ఆంజనేయులు, బైరి ప్రదీప్, ఎస్పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

**సూర్య, వీణవంక**




బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలను పురస్కరించుకొని వీణవంక మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు జెండా ఆవిష్కరణలు చేసి జై తెలంగాణ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలు వక్తలు మాట్లాడుతూ..... రజతోత్సవ వేడుకలతో కాంగ్రెస్ పార్టీ పతనం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పార్టీ కొట్లాడుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదంపై వెల్లువెత్తిన నిరసన

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల పట్టణంలో కోరుట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ , తెలుగు మహిళల ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ పపహాల్గం లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి ఆత్మ శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. భారతీయులంతా ఐక్యంగా ఉండాలని ఉగ్రవాదంశాశ్వతంగా అంతం అందించాలని పహాల్గంలో జరిగిన ఉగ్రదాడి భయంకరమైన విషాద ఘటనని ప్రవీణ్ పేర్కొన్నారు. హిందువులపై జరిగిన మరణకాండని తీవ్రంగా ఖండిస్తూ మృతుల ఆత్మ శాంతి చేకూర్చేందుకు కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన నిర్వహించారు. కోరుట్ల ఏకలవ్య నగరంలోని నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో దేశం నాయకులు కొక్కుల మహదేవ్, గంగులు ,రాజు, శేఖర్ ,గణేష్, సదువత్తుల నరహరి, మహిళా నాయకురాలు మల్లేశ్వరి, కళ్యాణి, దివ్య ,సోనీ ,శాంత, శైలజ ,పద్మ, రాణి, శిరీష ,రాధిక ,రాజేశ్వరి పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు. ప్రతి భారతీయ పౌరుడు మరియు మహిళలు నిరసన తెలుపాలని ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు.

## హెచ్.ఆర్డీ జీఎంకు గణ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆదివారం కొత్తగూడెం కార్పొరేట్ జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్డీ) గుంజపడుగు రఘుపతిని వాలీ బాల్ క్రీడాకారుల టీం తరఫున ఘనంగా సన్మానించారు. ఆర్జీ-3 ఎస్.ఓ. టూ.జీఎం గా పనిచేస్తున్న రఘుపతి కి ఇటీవల జిఎం గా పదోన్నతి లభించింది. ఈయన స్థానికంగా ప్రతినిత్యం స్టేడియంలో వాకింగ్ రావడం జరుగుతుంది. ఈ క్రమంలో ఆయనను ఘనంగా క్రీడాకారులు సన్మానించారు.

## సభకు వెళ్లకుండా కాంగ్రెస్ నేతలు అడ్డుకుంటున్నారు

**- బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ**

**- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**సూర్య - పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు రజతోత్సవ సభకు వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడుకుంటున్నారని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడారు. సభకు వెళితే సంక్షేమ పథకాలు రాకుండా చేస్తామని కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా సభను అడ్డుకోలేరని అన్నారు. ఆయన పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు... తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు

**-70 మంది విద్యార్థులతో కలకలలాడిన ఫంక్షన్ హాల్**

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్ పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007-08 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే వేదికగా కలుసుకున్నారు. తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా ఆనాడు చదువుకున్న పాఠశాలకు వెళ్లి తరగతి గదిలో ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పిల్లిపల్లెలోని కేఎన్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనానికి 90 మంది విద్యార్థుల గాను 70 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించుకున్నారు. ఉపాధ్యాయుడు పద్మనాభంతో పాటు తొటి మిత్రుడు పెండ్యాల శ్రీనివాస్ మృతిచెందగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించుకొని జ్ఞాపికలు అందించారు. సహపంక్తి భోజనాలు చేశారు. ఎవరు ఎక్కడ ఉంటున్నారు, ఎలా ఉంటున్నారు, పెళ్లిళ్లు అయ్యాయా, పిల్లలు ఎంతమంది, ఇలా అనేక కుశల ప్రశ్నలతో నాలుగు గంటల పాటు ఈ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు హాజరైన బి.ఆర్.ఏస్ నాయకులు

**సూర్య, రాయికల్**



కేసీఆర్ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించిన రజతోత్సవ సభకు రాయికల్ బి.ఆర్.ఏస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. రాయికల్ బి.ఆర్.యస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావం సందర్భంగా ప్రతి వార్డుల్లో జెండాలు ఎగర వేసి, రజతోత్సవ సభకు నాయకులు బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్,మాజీ ఏఎంసీ చైర్మన్ లు మారంపల్లి రాణి, ఏనుగుందుల ఉదయశ్రీ,కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయికుమార్, వళ్ళకొండ మహేష్ గౌడ్, శ్రీరాముల సువర్ణ సత్యనార్యాయణ,మాజీ కోఆప్షన్ సభ్యులు సోహైల్, పెండేల వనిత గణేష్,వార్డు ఇంచార్జ్ లు ఏనుగుందుల లింగం గౌడ్, ఇంతియాజ్, మోసిన్ బాబా,ప్రసాద్, రాంచంద్రం,వినోద్,మహేష్, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నాడు ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నేడు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఛలో వరంగల్ పేరిట ఎల్కతుర్తి x రోడ్ లో ఏర్పాటు చేసినటువంటి బి ఆర్ ఎస్ రజతోత్సవ సభలో లక్షలాది మంది పాల్గొనడం జరిగింది. ఇట్టి సభలో కరీంనగర్ కి చెందిన బిఆర్ఎస్ నాయకులు మహేష్, హరీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# 29 న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలి

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని చట్టబద్ధ హక్కులు యాజమాన్యం అమలు చేయాలని డిమాండ్ల తో ఈ నెల 29 తేదీన ఆర్జీ-3 జిఎం ఆఫీస్ ముందు జరుగు ధర్నాను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-1,2 విభాగాల్లో హెచ్ఎంఎస్ ఐఎఫ్టియు జేఏసీగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఎం.ఓదేలు, జి.లింగన్న అధ్యక్షతన జరిగిన మీటింగ్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థ అనేది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆ దినములో ఉన్న సంస్థ ఈ యొక్క సంస్థలో చట్టాలు అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తూ శ్రమ దోపిడి చేయటం జరుగుతున్నదని, ప్రధానంగా ఈ యొక్క బొగ్గుపై ఆధారపడే పరిశ్రమలో అమలవుతున్నటువంటి చట్టబద్ధ హక్కులు ఈ సంస్థలో ఏ కార్మికునికి అమలు చేయుట లేదని, అదే విధంగా బొగ్గు పరిశ్రమలో 2012 లో ఒప్పందం జరిగిన హై పవర్ కమిటీ చేసిన ఒప్పందాలు నేటికీ ఈ సంస్థలో అమలు కావట్లేదు, కనీసం లీవులు, పండుగ సెలవులు సర్వీస్ పే, వైద్యం ప్రమాదంలో మృతి చెందితే నష్టపరిహారం, 8 గంటల తరువాత పనిచేస్తే అదనపు వేతనం అమలు చేయుట లేదు, అదేవిధంగా ఇదే సంస్థలో పనిచేస్తున్నటువంటి సులబ్ నర్సరీ కార్మికులకు ఇతర వి భాగాల్లో మాదిరిగా వేతనాలు అమలు కావట్లేదు, ఇట్టి విషయాలపై గత దశాబ్ద కాలంగా ప్రభుత్వాలకు యాజమాన్యానికి ఎన్నో సార్లు వినతి పత్రాల రూపంలో ఆందోళన రూపంలో వారి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ నేటికీ పరిష్కారం కానీ పరిస్థితి లో తిరిగి మరో మారు యాజమాన్యం దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా కార్మికులందరూ మంగళవారం 29వ తేదీన జరిగే జిఎం ఆఫీస్ ధర్నాను విజయవంతం చేయాలని హెచ్ఎంఎస్ ఐఎఫ్టియు గా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో పి.రమేష్, సంపత్, షరీఫ్, హైమద్, ఓదేలు, శ్రీనివాస్, రమేష్ ,భాస్కర్ రెడ్డి, సుధాకర్, శంకర్, అనిల్ ,తదితరులు పాల్గొన్నారు

# పేదల పెన్నిధి మాజీ మంత్రి ఎమ్మెస్సార్....

## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు


**సూర్య కరీంనగర్**



రాజకీయంలో ఉన్నత పదవులు అలంకరించి ప్రజాసేవయే పరమావధిగా మాజీ మంత్రి ఏం సత్యనారాయణ రావు నిరంతరం పాటు పడ్డారని, ఆ మహానేత సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు కొనియాడారు. ఆదివారం మాజీ మంత్రి ఎమ్మెస్సార్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ లోని డిసిసి కార్యాలయంలో ఆ మహానేత చిత్రపటానికి రాజేందర్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమా నికి ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్, మానకొండూ రు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరు కాగా, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ ఏం సత్యనారాయణ రావు రాజకీయాల్లో నిజాయితీ గా నిస్వార్థంగా పేదల సంక్షేమానికి నిరంతరం పాటు పడ్డారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఎమ్మెస్సార్ లాంటి నేతలు చాలా అరుదుగా ఉంటారనీ, తెలంగాణ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన అంచలంచలుగా ఎదిగారని గుర్తు చేశారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శిగా, మూడుసార్లు ఎంపీగా, సుప్రీంకోర్టులో సీనియర్ కౌన్సిల్ తోపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆర్టీసీ చైర్మన్ గా అనేక పదవులు అలంకరించి వాటికి వన్నె తెచ్చిన నేత ఎమ్మెస్సార్ అని పేర్కొన్నారు. అనేక ఉన్నత పదవులు అలంకరించిన ఏమాత్రం గర్వం లేకుండా అందరితోనూ ఆప్యాయత గా ఎమ్మెస్సార్ వ్యవహరించే వారని కొనియాడారు. ఎమ్మెస్సార్ సేవలను కరీంనగర్ జిల్లా ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఎమ్మెస్సార్ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించామని తెలిపారు.

# ఘనంగా ఎమ్మెస్సార్ వర్ధంతి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మేనేని సత్యనారాయణ రావు (ఎమ్మెస్సార్) వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెస్సార్ తన రాజకీయ జీవితంలో ఎన్నో గొప్ప విజయాలు సాధించారని, నీతి నిజాయితీతో ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకుడని కొనియాడారు. రెండుసార్లు ఎంపీగా కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహించి ఈప్రాంత ప్రజలకు సేవలందించారన్నారు. ఎమ్మెల్యేగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా సేవలందించారని, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కీ విశేష సేవలందించారని, రెండు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ చైర్మన్ గా సేవలందించారని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004 లో పార్టీ అధికారంలోకి రావడానికి కీలక భూమిక పోషించిన గొప్ప నాయకుడు ఎమ్మెస్సార్ అని, ఆయన చేసిన సేవలు మరువలేనివని, నేటి తరానికి ఆయన అందించిన సేవలు ఆదర్శప్రాయమని గుర్తు చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ కోసం కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారుడని, తెలంగాణ ప్రజా సమితి నుంచి 1971 లో కరీంనగర్ ఎంపీ గా విజయం సాధించి తెలంగాణ వాణిని వినిపించారన్నారు. ఆ గొప్ప నాయకుని జీవిత ప్రయాణం, రాజకీయ ప్రస్థానం, నీతి నిజాయితీతో అనేక బాధ్యతలకు, తను చేసిన పదవులకు వన్నె తెచ్చిన చరిత్ర అని, ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయమని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెపు సారంగపాణి, ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల రామకృష్ణ, కనుమల్ల సంపత్, గంగారపు మహేష్, కారింగుల రాజేందర్, అన్నం ప్రవీణ్, వంగ రామకృష్ణ, బుర్ర రమేష్, మీస రాజయ్య, ఎం.డి అజ్గర్ పాషా, మిట్ట మోహన్ రావ్, గురుకుంట్ల స్వామి, మూడెత్తుల మల్లేష్, బైరెడ్డి కొండారెడ్డి, బండి మల్లయ్య, తెడ్ల బీరయ్య, భోగం సాయిరా, కురిమిండ్ల చిరంజీవి, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గూడెపు ఓదేలు, ఆరే రమేష్ రెడ్డి, జక్కు కుమారస్వామి, గుండారపు సాయి, మారపల్లి వంశీ, గొట్టె రాజశేఖర్, భోగం చిరంజీవి, పుట్ట రాజు, మూడెడ్ల రమేష్, మోత్కూరి శ్రీనివాస్, ఎండి గఫూర్, ఉప్పల మల్లారెడ్డి, కె మణి, ముద్రబోయిన స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ సెక్రెటరీని కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ కు విచ్చేసిన తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్,ఎఐసిసి కార్యదర్శి పి. విశ్వనాథ్ ని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి దామోదర నరసింహను కలిసిన ఆయుష్ వైద్య సంఘం

**సూర్య కరీంనగర్**



తెలంగాణ ఎన్ ఆర్ హెచ్ ఎమ్ ఆయుష్ వైద్యుల సంఘం బాధ్యులు ఆదివారం రోజున ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని కలిసి , సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా మూడు అంశాలను పరిష్కరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఆయుష్ మెడికల్ ఆఫీసర్ రిక్రూట్మెంట్ లో మిగిలిన పోస్టులను కూడా కలపి రిక్రూట్మెంట్ త్వరగా పూర్తి చేయాలని,గత పన్నెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు వీలైనంత త్వరగా నోటిఫికేషన్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని వినతిపత్రంలో కోరారు. దీనిపై ఆరోగ్య శాఖమంత్రి సానుకూలంగా స్పందించి , దశలవారీగా సమస్యలు పరిష్కరిద్దామని ఆయుష్ సంఘానికి తెలియజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రికి ఆయుష్ సంఘ బాధ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఆయుష్ అసోసియేషన్ అధ్యక్షులు డా.క్రాంతి కుమార్ , ఉపాధ్యక్షులు డా.రాజమోహన్ , డా.వెంకట స్వామి , ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.ప్రభాకర్ , డా. శాంత కుమార్ , డా.రాజేందర్ , డా. సబిత , డా. భార్గవి, డా.మృదుల, డా.హర్ష తదితరులు పాల్గొన్నారు.

## మే డే ను విజయవంతం చేయండి


**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ మే డే ను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి ఏఐటీయూసి నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ప్రపంచ కార్మిక దినోత్సవ పోరాట దినముగా జరపాలని గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సుతారి రాములు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం అమెరికా పట్టణంలోని చికాగో నగరంలో చిందించిన రక్తపు టేరుల మధ్య పేర్కొన్నారు. బ్రిటిష్ పరిపాలన రోజులలోనే కార్మికులకు ఎన్ని గంటల పని దినంతో పాటుకార్మిక చట్టాలు, సంక్షేమ పతకాలు ఉండాలని పోరాడి సాధించుకున్నరణి గుర్తు చేశారు. కార్మిక చట్టాలను నేడు కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడలు విభజించి కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా వివరిస్తుందన్నారు ప్రధానంగా కార్మికులకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాల ప్రకారం ఎనిమిది నెలల పనితో పాటు కనీస వేతనాలు సంక్షేమ పథకాలు అసంఘటిత రంగంలోని కార్మికులకు పని భద్రతతో పాటు ఈఎస్ఐ పిఎఫ్ కనీస పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి ముక్రం, మునుగోరి హనుమంతు, ఇరుగురాల భూమేశ్వర్, రామిల్ల రాంబాబు, రాచర్ల సురేష్,వెన్న మహేష్, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఎంఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ పిసిసి అధ్యక్షులు మాజీ ఎంపీ మాజీ మంత్రి స్వర్గీయ మేనేని సత్యనారయణ రావు నాలుగవ వర్ధంతిని కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నం సత్యనారాయణ, నాయకులు చిలుక హనుమంత రెడ్డి ఎర్రం కనకా రెడ్డి పొన్నం శ్రీనివాస్ జేరిపోతుల వాసు యస్వడా రాజ్ కుమార్ గొనె రామస్వామి బొగ రాజేశం సంగం మణిందర్ వికార్ అహ్మద్ ఖాన్ రాపర్తి రాజు బైరి మహేష్ కుతటి శ్రీనివాస్ కావ్వంపెల్లి రాజకుమార్ నివాళులు అర్పించడం జరిగింది.

# ఎస్- టీమ్ ఆధ్వర్యంలో పహల్గామ్ మృతులకు ఘన నివాళి

**సూర్య, వేములవాడ**




వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద పహల్గామ్‌లో ఉగ్రదాడి లో మృతిచెందిన టూరిస్టులకు ఎస్ టీమ్ అధ్వర్యంలో ఆదివారం కొవ్వు త్తులతో నివాళులు అర్పించారు. ఈ దారుణ ఘటనను నిరసిస్తూ, ఉగ్రవా దం నశించాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 28 మంది అమాయక పౌరు లు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని కలిగించిందనీ, ఈ అమానుష దాడి దేశవ్యాప్త ంగా తీవ్ర కలకలాన్ని రేపిందన్నారు. దేశ సమగ్రతను భగ్నం చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న ఉగ్రఎ ాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు. "ఒకవైపు మన సైనిక బలగాలు దేశ రక్షణ కోసం నిత్యం అపార త్యాగాలు చేస్తుంటే, అశాంతి కలిగించడమే లక్ష్యంగా ఉగ్రవాదులు అమాయకులపై దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా కుల, మతాలకతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఒక్కటై, జాతీయ ఐక్యతను ప్రతిబింబించాలన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపడానికి మరింత కఠినమైన చట్టాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న అరాచకులపై కేంద్రం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం ఇవ్వాలి

## - రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ డిసిసి కార్యా లయంలో నిర్వహించిన జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశానికి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సునీతారావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం నేతలు కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది, అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి సునీత రావు గారు మాట్లాడుతూ మహిళా సాధికారత సాధన కోసం శక్తి వంచన లేకుండా పోరాడాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని, మహిళ లకు 33% రిజర్వేషన్ అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో ప్రధానమంత్రి, రాష్ట్రపతి లాంటి ఉన్నతమైన స్థానాలలో మహిళలకు స్థానం కల్పించి ఘన చరిత్ర సృష్టించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కష్టపడ్డ మహిళా కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి జిల్లా స్థాయిలో వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఏఐసిసి సెక్రెటరీ ఈ విశ్వనాథన్ గారిని కోరినారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు పలు మండలాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మహిళా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

## జగిత్యాల మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పహెల్గాం మృతులకు నివాళి.

**.సూర్య జగిత్యాల**

ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారతదేశాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలుచేస్తున్న పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలని మహిళా ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. హిందువులనే లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్లో నిరాయుదులైన అమాయక హిందూ యాత్రికులపై దాడి చేసి నరమేధాన్ని సృష్టించడాన్ని నిరసిస్తూ జగిత్యాల మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహసిల్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మహిళ నేతలు మాట్లాడుతూ ఉగ్రవాదులు అత్యంత దారుణంగా భార్యల ముందు భర్తలను, పిల్లల ముందు తండ్రులను వారి గుర్తింపు అడిగి హిందువులు అని నిర్ధారించుకుని పాశ వికంగా హత్య చేయడం మహిళా లోకాన్ని తీవ్రంగా కలచి వేసిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రవాద పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచ చిత్రపటంలో లేకుండా చేస్తేనే భారత్ లో శాంతి నెలకొంటుందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైన యావత్ మహిళా లోకం మద్దతు ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు భీమనాతిని ఉమాదేవి, మీనాక్షి, సింగం పద్మ, మాధవి, లక్ష్మి, మమత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర నరసింహను కలిసిన ఆయుష్ వైద్య సంఘం

**సూర్య కరీంనగర్**

తెలంగాణ ఎన్ ఆర్ హెచ్ ఎమ్ ఆయుష్ వైద్యుల సంఘం బాధ్యులు ఆదివారం రోజున ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని కలిసి , సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా మూడు అంశాలను పరిష్కరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఆయుష్ మెడికల్ ఆఫీసర్ రిక్రూట్మెంట్ లో మిగిలిన పోస్టులను కూడా కలపి రిక్రూ ట్మెంట్ త్వరగా పూర్తి చేయాలని, దీనిపై ఆరోగ్య శాఖమంత్రి సానుకూలంగా స్పందించి , దశలవారీగా సమస్యలు పరిష్కరిద్దామని ఆయుష్ సంఘానికి తెలియజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రికి ఆయుష్ సంఘ బాధ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆయుష్ అసోసియే షన్ అధ్యక్షులు డా.క్రాంతి కుమార్ , ఉపాధ్యక్షులు డా.రాజమోహన్ , డా.వెంకట స్వామి , ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.ప్రభాకర్ , డా. శాంత కుమార్ , డా.రాజేందర్ , డా. సబిత , డా. భార్గవి, డా.మృదుల, డా.హర్ష తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి సభకు తరలి వెళ్లిన టిఆర్ఎస్ నాయకులు

**.సూర్య బోయినపల్లి.**



బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సేవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య జెండా ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ఈరోజు పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా పార్టీ జెండాను ఆవిష్కరణ చేసుకొని తొలి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి చెంద్ర శేఖర్ రావు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో తలపెట్టిన సభకు వెళ్లేందుకు కార్యకర్తలు ప్రజలు వస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాజీ సీఎం కేసీఆర్ రైతులకు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు తప్ప ఏం చేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు


**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాల యంలో మాజీ పిసిసి అధ్యక్షులు మాజీ ఎంపీ మాజీ మంత్రి స్వర్గీయ మేనేని సత్యనారయణ రావు నాలుగవ వర్ధం తిని కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షు డు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కా యస్వడా రాజ్ కుమార్ గొనె రామస్వామి బొగ రాజేశం సంగం మణిందర్ వికార్ అహ్మద్ ఖాన్ రాపర్తి రాజు బైరి మహేష్ కుతటి శ్రీనివాస్ కావ్వంపెల్లి రాజకుమార్ నివాళులు అర్పించడం జరిగింది.

## జపాన్ పర్యటన ముగించుకొని వచ్చిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

### -ఘనంగా స్వాగతం పలికిన ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**



జపాన్ పర్యటన ముగించుకొని ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లోని తన స్వగృహం కు చేరుకున్న ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ఎల్లారెడ్డి మండల సొసైటీ వైస్ చైర్మన్ మతమాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు అనంతరం కాంగ్రెస్ సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్ పూల బోకెను అందించారు , అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ తో కాసేపు ముచ్చటించారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గాదే తిరుపతి, బిట్ల సురేందర్, సయ్యద్ గఫర్, శకావతలి ,సతీష్ , జక్కులభూమయ్య భరత్ బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు

## దుబాయ్‌లో మృతి చెందిన నర్సాపూర్ గ్రామ వాసి

**సూర్య కమ్మర్ పల్లి**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన గుపల్లి రమేష్ అనే వ్యక్తి వయస్సు 40 దుబాయ్ అరబ్ దేశంలో బతుకు దెరువు కోసం వెళ్లిన గుపెల్లి రమేష్ గత నాలుగు రోజుల క్రిందట డ్యూటీ సమయంలో ఆకస్మాతుగా గుండె పోటుతో దుబాయ్ దేశంలో మరణించడంతో ఆదివారం రోజున అతని శవాన్ని దుబాయ్ నుండి స్వ గ్రామనికి చేరుకోగా అదే రోజు సాయంత్రం పూట అంతక్రియలు నిర్వహించడం జరిగింది. ఇతని భార్య సత్తెమ్మ ఒక కొడుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు, ఈ విషయాన్ని తెలుసుకున్న కూటింబికులు తీవ్ర ఆందోళన లోనయ్యారు, మరియు గ్రామ ప్రజలు విషాదంలో మునిగారు.

## మే డే ను విజయవంతం చేయండి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ మే డే ను విజయవంతం చేయా లని కార్మిక వర్గానికి ఏఐటీయూసి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ప్రపంచ కార్మిక దినోత్సవ పోరాట దినముగా జరపాలని గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు సుతారి రాములు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం అమెరికా పట్టణంలోని చికాగో నగరంలో చిందించిన రక్తపు టేరుల మధ్య పేర్కొ న్నారు. బ్రిటిష్ పరిపాలన రోజులలోనే కార్మికులకు ఎన్ని గంటల పని దినంతో పాటుకార్మిక చట్టాలు, సంక్షేమ పతకాలు ఉండాలని పోరాడి సాధించుకున్నరణి గుర్తు చేశారు. కార్మిక చట్టాలను నేడు కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడలు విభజించి కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా వివరిస్తుందన్నారు ప్రధానంగా కార్మికులకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాల ప్రకారం ఎనిమిది నెలల పనితో పాటు కనీస వేతనాలు సంక్షేమ పథకాలు అసంఘటిత రంగంలోని కార్మికులకు పని భద్రతతో పాటు ఈఎస్ఐ పిఎఫ్ కనీస పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి ముక్రం, మునుగోరి హనుమంతు, ఇరుగురాల భూమేశ్వర్, రామిల్ల రాంబాబు, రాచర్ల సురేష్,వెన్న మహేష్, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## హుజురాబాద్‌లో దారి పొడుగునా వాహనాలే

**సూర్య, హుజురాబాద్**

బిఆర్ఎస్ రజతోత్సవంను పురస్కరిం చుకొని ఎల్కతుర్తి లో జరిగే సభకు వెళ్లే వాహనాలతో రోడ్లన్నీ నిండిపోయాయి. సభ కోసం వచ్చే వాహనాలు మధ్యా హ్నం నుండి ప్రారంభం అయ్యాయి. దీంతో హుజురాబాద్ పట్టణం నుండి వెళుతుండడం తో రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి. పట్టణంలో రోడ్ల పై కిలో మీటర్ల పైగా వాహనాలు నిలిచి ఉన్నాయి. వాహనాలను క్రమ పద్దతిలో సభకు పంపడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. చాలా దూరం నుంచి సభకు వచ్చే వారు రోడ్డు పక్కనే తమ వాహనాలను ఆపుకొని భోజనాలు, టిఫిన్లు చేశారు. సభకు కేసిఆర్ వచ్చే వరకు కూడా వాహనాలు ఇంకా పోతూనే ఉన్నాయి.